


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 133 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 11 మార్చి 2025 | వెల : 4/-


## సిరియాలో ప్రతీకార హత్యలు.. ఎక్కడ చూసినా శవాలే..!




- ★ సిరియాలో దాడులు తీవ్రతరం
- ★ గత 48 గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు
- ★ మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారు
- ★ మార్చి 6 నుంచి 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడి

## పన్నులు తగ్గించాలని కోరవద్దు




- ★ జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దు
- ★ పన్నులు తగ్గించడం వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదు
- ★ ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత – కేంద్రమంత్రి గడ్కరీ

## క్రమ పద్ధతిలో రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం




- జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- రూ.4వేల 500కోట్లు పెట్టి దిగిపోయారు
- అశోక్ లేల్యాండ్ సంస్థ వాహనాల బాడీబిల్డింగ్
- తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్న లోకేశ్
- చిక్కీ, గుడ్డు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా వెయ్యికోట్ల ఆదా
- రాజకీయ వారసులను నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే – చంద్రబాబు కాదు
- వీసీల నియామకాల్లోనూ కట్టుదిట్టమైన చర్యలు
- మొదటిసారి ఎమ్మెల్యేలకు రాజకీయ శిక్షణ తరగతులు అవసరం

## అమరావతిలో 13 సంస్థలకు

# భూ కేటాయింపులు రద్దు

- భూ కేటాయింపులు రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం
- రెండు సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్చాం
- మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో భేటీ
- అమరావతికి లక్షల కోట్లు అవసరం లేదు
- రాజధాని కోసం ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదు



ఏపీ రాజధాని అమరావతి లో 13 సంస్థలకు బిగ్ షాక్ తగిలింది. భూ కేటాయింపులు రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో భేటీ అయిన ఈ కమిటీ.. రాజధానిలో పలు సంస్థలకు కేటాయించిన భూములపై

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి




- ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు
- కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశా
- రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు నేను తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చా

## ప్రణయ్ కేసులో ఒకరికి ఉరి.. ఆరుగురికి జీవితఖైదు

- ప్రణయ్ హత్య కేసులో నల్గొండ
- ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు
- ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధింపు
- మిగిలిన నిందితులకు జీవిత ఖైదు
- 6 ఏళ్లకు పైగా కోర్టులో విచారణ
- ప్రణయ్ హత్య కేసులో ఏ1గా ఉన్న నిందితుడు




## 39 సార్లు కాకుంటే 99 సార్లైనా పోతాం తప్పేంటి?

- బీఆర్ఎస్, బీజేపీపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- కేంద్రమంత్రులు హైదరాబాద్‌కు వచ్చి సమీక్షలు పెడితే కిషన్‌రెడ్డి ఎందుకు రాలేదు
- కేసీఆర్ బాధపడతాడని రాలేదా అని నిలదీత
- కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించిన సీఎం
- అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి
- కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా
- పదేండ్లు కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించిన సీఎం రాష్ట్రానికి పనికొచ్చే అంశాలను ప్రస్తావించాలని మీడియా ప్రతినిధులకు సూచించారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి అనేక అంశాలను మీడియాతో పంచుకున్నారు.

**అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి :** బడ్జెట్‌లో ప్రాజెక్టులకు కేటాయించే నిధులు పరిమితంగానే ఉంటాయన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోదీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని స్పష్టం చేశారు. మెట్రో తానే తెచ్చానన్న కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు వివరించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణకు అడ్డు పడుతున్నది ఈటెల రాజేంద్రనేకదా అని ఎదురు ప్రశ్నించారు.


– వివరాలు 2 లో


## పాలన చేతగాక ప్రకృతి మీద కూడా నిందలా?




- సర్కారు నిర్లక్ష్యంతోనే ఎండుతున్న పంటలు
- ప్రకృతి వైపరీత్యం కాదు.. ప్రభుత్వ వైఫల్యం
- కేసీఆర్ ఇచ్చిన నీళ్ల రేవంత్ రాంగనే మాయమా?
- వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండినయ్
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

# ఇక రాహుల్ మార్క్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అంటే అంతర్గత ప్రజాస్వామ్యానికి పెట్టింది పేరు. నాయకులు ఎవరికి వారు తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటారు. స్వేచ్ఛ ఉంది కదా అని తమకు అనుగుణంగా మలుచుకుంటూ పార్టీ లైన్ దాటుతుండే వారు. ఈ స్వేచ్ఛతో పార్టీ కి వచ్చే తిప్పలు అన్ని ఇన్ని కావు.. ఆ క్రమంలో ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి మంచిని మైక్ లో చెప్పండి. మహా సముద్రం లాంటి పార్టీ.. ఏ రాజకీయ పార్టీలో లేని స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీ లో ఉంటుంది. సొంత పార్టీ నేతల్నే స్థాయీ బేధం లేకుండా టార్గెట్ చేస్తుంటారు నాయకులు.. మరే పార్టీలో అలా ఉండదు.. తమ పార్టీలో ఉన్న అంతర్గత ప్రజాస్వామ్యం గురించి ఆ పార్టీ నాయకులు కూడా గొప్పగా చెప్పుకుంటారు. అయితే నాయకులకు అంత స్వేచ్ఛ వల్ల అనేకసార్లు మిస్ ఫైర్ అయిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ఆ పరిస్థితికి బ్రేక్ వేసేందుకు రెడీ అయ్యారంట తెలంగాణ నూతన ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్. అందులో భాగంగా రాగానే తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటుతో తన మార్క్ చూపించారనే చర్చ జరుగుతోంది. మార్క్ చూపించడమే కాదు అది కంటిన్యూ అవుతుందనే సంకేతాలు కూడా ఇస్తున్నారంట.పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడినా, పార్టీ ఇంటర్నల్ విషయాలు బయట మాట్లాడినా చర్యలు తప్పవనే ఇండికేషన్ ఇవ్వకనే ఇచ్చారు నటరాజన్.. పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని కులగణ సర్వే చేసింది. ఈ సర్వేని ఉద్దేశించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తప్పుపడుతూ.. తన సొంత యూట్యూబ్ ఛానల్‌లో ఆ సర్వే నివేదికను తగల పెడుతూ అసభ్యకరంగా మాట్లాడారు. దాంతో ఆయనకు పార్టీ షోకాజ్ నోటీసు లు ఇచ్చింది. దానికి మల్లన్న వివరణ ఇవ్వలేదు. దాంతో పార్టీ చాలా రోజులు తీన్మార్ మల్లన్న పై వేటు వేయడానికి ఆలోచించింది. అయితే మీనాక్షి నటరాజన్ వచ్చిన వెంటనే ఈ ఇష్యూపై రియాక్ట్ అయి.. తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తూ ఇష్టానుసారం వ్యవహరించే నేతలు ఒక్కసారిగా అలెర్ట్ అవుతున్నారంట.మరోవైపు పార్టీ సీనియర్ నేత వీహెచ్ సైతం తన నివాసం లో రాజకీయ పార్టీ లకు అతీతంగా మున్నూరు కాపు సామజికవర్గానికి చెందిన నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో అఖిలపక్ష కమిటీ వేయడంతో పాటు మున్నూరు కాపులకు కాంగ్రెస్‌లో ప్రాధాన్యత తగ్గిందని కామెంట్లు చేశారు. అలాగే కులగణనపై మీటింగులో పాల్గొన్న ప్రతిపక్ష నేతలు నెగిటివ్‌గా మాట్లాడారు. తమ బలం చూపించుకోడానికి పార్టీ కతీతంగా ఒక సభ పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారుబీఆర్ఎస్, బీజేపీ మున్నూరు కాపు నేతలు కూడా పాల్గొన్న ఈ మీటింగులో ఆ వర్గానికి మంత్రి వర్గంలో చోటు దక్కక పోవడంపై విమర్శలు గుప్పించారు. కులగణనలో మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తక్కువగా పేర్కొన్నారని ఎత్తి చూపించారు. ఆ మీటింగ్ వ్యవహారం తెలుసుకున్న మీనాక్షి నటరాజన్ వీహెచ్‌తో పాటు అందులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలపై సీరియస్ అయ్యారంట. పార్టీలో సీనియర్ నాయకులు అలా ఇంట్లో అన్ని పార్టీ ల నేతలతో సమావేశమై.. కులగణలపై , కాంగ్రెస్ పార్టీ లో మున్నూరు కాపులకు ప్రాధాన్యత గురించి చర్చించడం ఏంటని సీరియస్ అయ్యారంట. దానికి సంబంధించి వి.హనుమంతరావుని గాంధీ భవన్ కి పిలిపించి మందలించారన్న టాక్ వినిపిస్తోంది.అదలా ఉంటే సిఎం రేవంత్ రెడ్డి సైతం మంచి మైక్‌లో చెప్పాలని.. చెడు చెవిలో చెప్పాలని విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. బహిరంగంగా పార్టీ లైన్ మాట్లాడితే సహించేది లేదని ఆయన ఇచ్చిన ఆ ఇండికేషన్ హాట్ టాపిక్‌గా మారింది. సీఎం అలా చెప్పడం.. మీనాక్షి నటరాజన్ పార్టీ లైన్ దాట్టొద్దు అని, ఎవరి పని వారు చేయాలని క్లియర్‌గా స్పష్టం చేయడం. దానికి తగ్గట్లే రాగానే తీన్మార్ మల్లన్నపై వేటు పడటంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్ అవుతున్నారంట. సీనియర్ నాయకుడు వీహెచ్ మీటింగ్ పై ఆమె సీరియస్ అవ్వడంతో.. ఇక ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే పార్టీలో తమ పప్పులు ఉడకవని నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణ కాంగ్రెస్‌కి మంచి రోజులు వచ్చాయని, అందరికీ క్రమశిక్షణ అలవడుతుందని సీనియర్లు ఆనందపడిపోతున్నారు.




# అడ్డగోలుగా ఎర్రమట్టి తవ్వకాలు

**వరంగల్ :** ఊరికి చెరువులు ఎంతో ఉపయోగకరమని భావించిన పెద్దల ఆశయాలకు భంగం కలిగించే రీతిలో చెరువులలోని మట్టి, ఎర్రమట్టి, మొరం దందా కొనసాగుతోంది. చెరువులలో మట్టి పూడిక తీయడానికి జిల్లా అధికార యంత్రాంగం నుంచి అనుమతులు తీసుకొని, మార్గదర్శకాల మేరకు మాత్రమే మట్టి తవ్వకాలు చేపట్టాలని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని స్థానికంగా ఉన్న సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పల్లె ప్రజానీకానికి తీరని శాపంగా మారుతుంది.సమాజానికి విఘాతం కలిగించే సందర్భం ఏదైనప్పటికీ, కట్టడి చేయాల్సిన పోలీస్ యంత్రాంగం, పంచాయతీరాజ్ శాఖలు కల్లుండి కబోది లాగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో నిత్యం మట్టి, ఎర్ర, మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నిరాటకంగా సాగుతుంది.తాజాగా మండలంలోని ఆదివారం పేట గ్రామపంచాయతీ కి చెందిన ఎర్ర చెరువులో మట్టి, ఎర్రమట్టి, మొరం తవ్వకాలను చేపడుతున్నారు. మండలంలోని ధన్వాడ జాధరావు పేట రోడ్డు పనులు చేస్తున్న పీడీఆర్ సంస్థ ఈ చెరువు నుండి మట్టి తరలిస్తోంది. ఉదయం సాయం సంధ్య వేళలో గత నెల రోజుల నుండి ఇష్టారీతిన మట్టి తరలింపు జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఇరు ప్రక్కల సైడ్ బర్మ్‌లను ఏర్పాటు చేయడానికి మట్టి అవసరం ఏర్పడుతుండగా, సదరు కాంట్రాక్టర్లు అందుబాటులో గల అడవుల్లో లేదా చెరువుల్లో మట్టిని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల్లోని మట్టిని తవ్వడానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి.చెరువు పరిస్థితుల నేపథ్యంలో పూడిక మట్టి లాగా తీయడానికి మాత్రమే అవకాశాలు ఉండగా, అందుకు విరుద్ధంగా జెసిబి ప్రొక్లైన్ల ద్వారా గోతుల మాదిరిగా తవ్వుతూ, భారీ టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు జరుగుతోంది. చెరువులో మట్టి తీయడానికి మూడు నాలుగు ఫీట్ల లోతుతో సమాంతరంగా మట్టి తవ్వకాలు చేపట్టాలని మార్గదర్శకాలు పేర్కొంటుండగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన పంచాయతీ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పత్తా లేకుండా పోవడంతో మొరం దందా నిర్వాహకులకు ఆడింది ఆట.. పాడింది పాటగా సాగుతోంది.కాంట్రాక్టర్లు మట్టి తవ్వకాలు చేపడితే ప్రభుత్వానికి రాయల్టీ రూపేనా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టనట్లుగా అడ్డు అదుపు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు కాంట్రాక్టర్లు సైతం మట్టి తరలింపు యదేచ్ఛగా కొనసాగుతోంది. ప్రజా అవసరాలకు భిన్నంగా కొనసాగుతున్న కార్యకలాపాలను అదుపు చేయాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తూ మిన్నుకుండి పోతుందా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.చెరువులలో పెద్దపెద్ద గోతులు ఏర్పడడం వల్ల వర్షాకాలంలోని నీరు గుంతలలో నిలువ ఉండి, చెరువు కింది ఆయకట్టుకు ప్రయోజనం లేకుండా పోతుందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూము మత్తడి ద్వారా నీటి సరఫరా కావాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ చెరువులలో ఏర్పడిన నూతుల మాదిరిగా తలపిస్తున్న గోతుల వల్ల రాబోయే రోజుల్లో నీటి నిల్వలు ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి.నీటి గుంతలలో పడి చిన్నారులు, చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన జాలర్లు, పశువులు ప్రమాదాలు ఎదుర్కొన్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సంబంధిత శాఖలు చెరువులలో మట్టి, ఎర్ర మట్టి, మొరం దందాలను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.చెరువులలో మట్టి తవ్వకాల వల్ల మున్ముందు ప్రమాదాలు సంభవించకుండా, భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించాలని, అందుకు అనుగుణంగా నిరంతరం సదరు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి, ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



# పోసాని స్టేషన్ టూర్...

**కడప :** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ మీద తీవ్ర అభ్యంతర పదజాలంతో విమర్శలు గుప్పించిన పోసాని కృష్ణమురళీ.. పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక కేసులో అరెస్టై రిమాండా ముగిసిన వెంటనే.. మరో కేసులో అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. ఒక కేసులో బయటకు వచ్చే లోగానే.. అటునుంచి అటే మరో కేసులో విచారణ పేరుతో పోలీసులు పట్టుకుపోతున్నారు. ప్రశాంతంగా సినిమా పరిశ్రమలో ఉన్న పోసాని.. తన నోటికి పని చెప్పడంతో ఇప్పుడీ పరిస్థితి కొని తెచ్చు?కున్నారు అంటున్నారు.. ఆయన సన్నిహితులు. ఇన్నాళ్లికి కానీ, అసలు రాజకీయాలు అంటే ఎలా ఉంటాయి, వాటి ప్రభావం ఏ తీరుగా ఉంటాయో తెలిసొచ్చేలా చేస్తున్నారు. కాగా.. ఈ మధ్య కడపలోని మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయినా.. ఆయన కోర్టులు, స్టేషన్ల చుట్టూనే తిరిగుతున్నారు. అందుకు కారణమేంటి. ఎన్నాళ్లు పోసాని కేసుల ఊబి నుంచి బయటపడే అవకాశాలు లేవు అనే చర్చ రాష్ట్రంలో తీవ్రంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పోసానిపై రాష్ట్రంలో నమోదైన వివిధ కేసులు.. పోసాని బయటకు రాకపోవడాని కారణాల్ని తెలుసుకుందాం.ఆలోచనకు తోచిందే మాట, నోటికి వచ్చిందే విమర్శ అన్నట్లు వైసీపీ హయాంలో ప్రెస్మీట్లల్లో తీవ్రమైన అభ్యంతర, వివాదాస్పద వ్యాఖ్యాలు చేసిన పోసాని కృష్ణమురళీపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. వీటిలో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించడం వంటి కారణాలతో నమోదైన కేసులే అధికం. ఏఏ జిల్లాల్లో కేసులు నమోదు చేశారు అంటే..

కడప జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లల్లో పోసాని కృష్ణ మురళీపై పోలీసు కేసు నమోదైంది. పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీసీ సెల్, ఎస్సీ సెల్ నేతలు ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. పోసాని పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు పోలీస్ స్టేషన్‌లోనూ ఇలాంటి కేసే నమోదైంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. ఇలాగే.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం పోలీస్ స్టేషన్లో, కృష్ణా జిల్లా గుడివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో, అనంతపురం జిల్లాలో ఇలా.. రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి చివరి నాటికి దాదాపు 50కి పైగా పోలీసు కేసులు నమోదైయ్యాయి. ఇవ్వన్నీ.. ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మాటలపైనే నమోదైయ్యాయి.పోసానిపై నమోదైన కేసుల్లో చాలా వరకు భారతీయ న్యాయ స్మృతి (ఃఔౌ) 2023 లోని వివిధ సెక్షన్లు కింద కేసులు పెట్టారు. వాటిలో.. వ్యక్తిగత అవమానం చేయడం(సెక్షన్ 323), ఇతరుల గౌరవాన్ని హననం చేయడం లేదా తప్పుడు ఆరోపణలు చేయడం(సెక్షన్ 499), ఉద్దేశపూర్వకంగా అవమానించడం ద్వారా శాంతి భంగం చేయడానికి ప్రేరేపించడం(సెక్షన్ 504), ఇతరులను బెదిరించడం లేదా హాని చేయాలని బెదిరించడం( సెక్షన్ 506), గోప్యంగా లేదా గుర్తు తెలియని విధంగా బెదిరింపులు పంపించడం(సెక్షన్ 507), మహిళల వినయం అవమానపరిచే చర్యలు(సెక్షన్ 509) వంటి సెక్షన్లను జోడించారు.సినీ నటుడు, వైఎస్ఆర్సీపీ నాయకుడు పోసాని కృష్ణమురళీపై ఏపీలోని అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో తొలిసారిగా 2025 ఫిబ్రవరి 24న అరెస్టు చేశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పోసానిని అరెస్టు చేసిన పోలీసులు.. రైల్వే కోడూరులో విచారించి, అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచగా.. 14 రోజుల రిమాండ్ విధించడంతో.. రాజం పేట సబ్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఏపీ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పోలీసు కేసులు నమోదవుతూనే ఉన్నాయి.పోసానికి అన్నమయ్య జిల్లాలోని ఓబులాపురంలో నమోదైన కేసులో బెయిల్ మంజూరు అయ్యింది. కానీ.. రాష్ట్రంలోని మిగతా కేసుల్లో ఆయపై నమోదైన కేసుల కారణంగా.. ఇంకా విడుదల సాధ్యం కాలేదు. తాజాగా.. పోసాని కృష్ణ మురళీపై విజయవాడలోని ఓ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా.. కర్నూలు జిల్లా జైలు నుంచి పీడీ వారెంట్ పై విజయవాడకు

# ఫ్రాడ్ అంటూనే ఫ్రాడ్‌లో ముంచేస్తున్నారు...

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో అతి పెద్ద స్కాం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే మార్కెట్‌లో పెద్ద పెద్ద కుంభకోణాలు వెలుగులోకి వస్తుండగా.. ఇప్పుడు మరో కొత్త స్కాం బయటపడింది. అందులోనూ పూటకో సైబర్ మోసం వెలుగులోకి వస్తూ.. జనాలను గజగజా వణికిస్తున్నాయి. అమాయకులను బురిడీ కొట్టిస్తూ ఖాతాలు ఖాళీ చేస్తున్న సైబర్ నేరగాళ్లను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా.. కొత్త కొత్త రూపాల్లో దోపిడీలకు పాల్పడుతూ సవాళ్లు విసురుతూనే ఉన్నారు. మోసం జరుగుతుంది అని తెలుసుకునేలోపే.. జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతుండటంతో.. లబోదిబోమంటూ గుండెలు బాదుకోవటమే బాధితుల వంతవుతోంది. ఈ నేపథ్యంలో.. నగరంలో కొత్త స్కాం వెలుగులోకి వచ్చింది.అమెరికాకు చెందిన ‘పే పాల్’ యాప్ వినియోగిస్తున్న కస్టమర్ల డేటాను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. విదేశాల్లో ఉంటున్న కస్టమర్లే టార్గెట్‌గా ఈ కుంభకోణానికి తెరతీసినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు.. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలను సరిచేస్తామంటూ కస్టమర్లను నమ్మించి.. బ్యాంకు అకౌంట్, డెబిట్, క్రెడిక్ కార్డుల వివరాలు సేకరించి ఖాతాల్లో నగదు కాజేస్తున్నట్టు గుర్తించారు. ఈ కాల్ సెంటర్ మీద.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సోదాలు చేసి సుమారు 63 మందిని అదుపులోకి తీసుకుంది. అలాగే, భారీగా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంది.

హైటెక్ సిటీలోని పత్రికా నగర్ వేదికగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా ఆగడాల గురించి.. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ స్కాంలో భాగంగా ఇప్పటివరకు 63 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. నిందితుల్లో ఎక్కువ మంది ఈశాన్య దేశాలకు చెందిన వాళ్లే ఉన్నారని తెలిపారు. అమెరికాకి చెందిన పే పాల్ అనే యాప్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని.. అధునాతన సాఫ్ట్ వేర్లు (ఐబీమ్, ఎక్స్ లైట్) ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్టు వివరించారు.విదేశాల్లో ఉన్న కస్టమర్లనే లక్ష్యంగా చేసుకుని ఫిషింగ్ మెయిల్స్ పంపుతున్నారని... ఫ్రాడ్ ప్రివెన్షన్ టీమ్ అని చెప్పుకుంటూ కాల్స్ చేస్తున్నారని అధికారులు తెలిపారు. 63 మంది నిందితుల్లో 22 మంది అమ్మాయిలు ఉన్నట్టు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి వీళ్లను రిక్రూట్ చేసుకున్నారని చెప్పుకొచ్చారు. కాల్ సెంటర్‌లో ఉద్యోగాల పేరుతో వీరిని నియమించుకున్నట్టు తెలిపారు. ఎలా సైబర్ నేరాలకు పాల్పడాలో కూడా శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఒక్కొకరికి రూ. 30 వేల జీతం కూడా ఇచ్చారని అధికారులు వివరించారు. ఎక్సిటో సొల్యూషన్స్ ఎండీ చందా మనస్వినిని కూడా అరెస్ట్ చేసినట్టు అధికారులు ప్రకటించారు. నెట్‌వర్క్‌ను ఆపరేట్ చేస్తున్న జాదు భాయ్, రాహుల్ అలియాస్ ప్రతిక్‌ను కూడా అదుపులోకి తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నిందితుల నుంచి 52 మొబైల్ ఫోన్స్, 63 ల్యాప్ టాప్స్, 27 ఐడీ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు.

## హోళి నుంచి అమరావతి పనులు...

**అమరావతి :** అమరావతి రాజధానినిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం. పనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వం ముహూర్తం సిద్ధం చేసింది. ఈనెల 12 నుంచి 15 మధ్య రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఖచ్చితమైన ముహూర్తాన్ని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరిగే పరిస్థితి కనిపిస్తోంది. గత అనుభవాల దృష్ట్యా మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. అన్ని విధాలా అమరావతి రాజధానిని అందుబాటులోకి తేవాలన్నది సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని విషయంలో కదలిక వచ్చింది. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని ఎంపిక జరిగింది. అందరి ఆమోదంతో ఏకాభిప్రాయంతో అమరావతిని ఎంపిక చేశారు. రాజధాని నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారింది. అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అయితే మూడు రాజధానుల నిర్మాణం పూర్తి చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేయాలని సంకల్పంగా పెట్టుకుంది.కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. మరోవైపు వివిధ సంస్థల ద్వారా పెట్టుబడి సేకరణ కూడా జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణానికి దాదాపు 40 వేల కోట్ల రూపాయలు సమీకరించింది కూటమి ప్రభుత్వం. మరోవైపు వివిధ సంస్థలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయి. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం.. ఇంకోవైపు ప్రైవేటు సంస్థల భవనాల నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. గత అనుభవాల దృష్ట్యా 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని బలమైన సంకల్పంతో ముందుకు అడుగు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.2029 లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ సమయానికి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం. తద్వారా రాజధాని నిర్మాణం పూర్తి చేశామని.. తమను ఆశీర్వదించాలని ప్రజల వద్దకు వెళ్లేందుకు కూటమి ఆలోచనగా తెలుస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. తమ సొంత శాఖ కంటే రాజధాని నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారు.

## 2029 కోసం ప్రణాళిక...

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ప్రజల్లోకి బలంగా వెళ్లాలని నిర్ణయించారు. అయితే అది బిజెపి, జనసేన లతో స్ట్రాంగ్ బంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ జపం పఠిస్తున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. చంద్రబాబు ఎక్కువగా సేఫ్ జోన్ చూస్తుంటారు. సేఫ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో లాభనష్టాలు బేరీజు వేసుకొని అడుగులు వేస్తుంటారు. అందుకే 2024లో హిట్ అయిన కాంబినేషన్ కొనసాగాలని కోరుకుంటున్నారు. మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ కావడంతోనే చంద్రబాబు.. 2029 లోను ఇదే రిపీట్ చేయాలని భావిస్తున్నారు.2018లో ఎన్డీఏనుంచి బయటకు వచ్చిన చంద్రబాబు మూల్యం చెల్లించుకున్నారు. మోడీ ఆగ్రహానికి గురై అధికారానికి దూరమయ్యారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఇబ్బంది పడ్డారు. అందుకే మళ్ళీ అలాంటి తప్పు చేయకూడదని భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రధాని మోదీని అనుసరిస్తున్నారు. వాస్తవానికి మోడీ చంద్రబాబు కంటే జూనియర్. ఈ విషయాన్ని చంద్రబాబు చాలా సార్లు చెప్పుకొచ్చారు కూడా. అయితే ఇప్పుడున్న రాష్ట్ర రాజకీయ సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్రంతో ముందుకెళ్లాల్సిన అనివార్య పరిస్థితి చంద్రబాబుకి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విషయంలో కూడా చంద్రబాబు ప్రశ్నించడం లేదు. వీలైనంతవరకు విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు. హిందీని రాష్ట్రాల మీద రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తుండడం పై విపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ విషయంలో నోరు మెదపడం లేదు.ఏపీలో పవన్ కళ్యాణ్ విషయంలో చంద్రబాబు ఎన్నడూ చూపని రాజకీయ ఉదారత చూపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు ఏపీ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారు. ఏపీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన ఫోటో పెట్టించారు. నాగబాబును ఎమ్మెల్సీ చేసి మంత్రిగా అవకాశం ఇస్తున్నారు. అయితే ఇక్కడే ఒక రకమైన పరిస్థితి కనిపిస్తోంది. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ను ప్రాధాన్యం ఇస్తే సరిపోతుందా.. తమ పరిస్థితి ఏంటని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా 21 మంది ఎమ్మెల్యేలు ఉన్న జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇస్తే.. ఏంటనేది ఇప్పుడు ప్రశ్న. ఇంకోవైపు బిజెపి సైతం తమకు మరో మంత్రి పదవి కావాలని కోరుకుంటుంది. అయితే చంద్రబాబుకు ఇవేవీ కనిపించడం లేదు.. ఇవేవీ వినిపించడం లేదు. ఆయన దృష్టి అంత 2029 ఎన్నికలపైనే ఉంది.

# ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రీబాయి

**చదువుల తల్లి సావిత్రీబాయి పూలే...**

**సావిత్రీబాయి పూలేకి తోకల శ్రీనివాస్ రెడ్డి ఘన నివాళి..**



**రాజేంద్రనగర్,మార్చి 10** స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి తోకల శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్త్రీ విద్య కోసం..తన జీవితాన్ని దార పోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని అభివర్ణించారు.సామాజిక అసమానతలు,లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని తోకల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే లక్ష్యలు,ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు.బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి వారి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు నేటి యువతి,యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొమురయ్య, కాడెం సుధాకర్,బిక్షపతి,కోరని శ్యామ్,శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**నివాళులర్పించిన ప్రముఖులు...**

సావిత్రి భాయ్ వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు భూపాల్ రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కోరని బాలరాజ్, రాజేంద్రనగర్ సర్కిల్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు సూర్యం,బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బిక్షపతి, నాయకులు మంగళవారం శ్రీనివాస్, పచ్చ నర్సింగ్ రావు, సత్యనారాయణ, యాదమ్మ యాదవ్, చంద్రశేఖర్,సుమన్,వెంకటేష్,గౌతమ్ లు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరిస్తున్నాం..





**ప్రజావాణికి 3 అర్జీలు**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్**

**రాజేంద్రనగర్,మార్చి 10** ప్రజావాణి కార్యక్రమంలో బాధితులు ఇచ్చే ఫిర్యాదలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వాటిని సత్వరమే పరిష్కరిస్తున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు.సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల సమస్యలను అడుగుతూ అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.ప్రజావాణిలో 3 విన్నపాలు రాగా అందులో ఎలక్ట్రికల్ విభాగానికి ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేస్తున్నట్లు సూచించారు.అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని వివరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులను పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# పాత్రలలో మాధవపెద్ది స్వరం పరకాయ ప్రవేశం

“వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హొహ్హొ నాకే ముందు” అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను వినని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావు ది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవ పెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకే తర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవ పెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు’ అని తిను బండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు’ అని ధూమ పానం అనర్థాల గురించి హెచ్చరిం చినా, అయయో జేబులో డబ్బులు పోయెనే’ అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి’ దేవా అంటూ తత్వాన్ని బోధించినా, భలేచాన్సులే’ అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవ పెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్’ అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకు డు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయా ళం, హిందీ, సింహాళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరస య్య, సుందరమ్మ దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకా లలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయ ణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్లి, తను నాగిరెడ్డితో కలిసి అప్పడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఆయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించాడు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టా డు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వర రావు, ఘంటసాల వెంకటేశ్వర రావు తదితరు లందరితో పనిచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయ య్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జొడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నొళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి.75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండ గొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందఱో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది.పద్యం ఆయన గళంలో వయ్యారా లు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడు తున్నది పాత్రలేమో, పాత్రదారు లేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది. ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది. ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలి గింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారా లను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలు లో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్లో నాన్న పాడిన ‘వివాహ భోజనంబు’ పాట ‘సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్’గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించ లేదు.

## రోడ్డు ప్రమాదం కేసులో వ్యక్తికి జైలు శిక్షతో పాటు జరిమానా

**మందమర్రి,మార్చ్10(సూర్య రేఖ)** తొమ్మిది సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతికి కారణమైన లారీ డ్రైవర్ పై నేరం రుజువు కావడంతో 18 నెలల జైలు శిక్షతోపాటు రూ.8 వేల జరిమానా విధిస్తూ ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ న్యాయాధికారి సోమవారం తీర్పును వెల్లడించారు. మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం 2016 అక్టోబర్ 5వ తారీఖున మంచిర్యాల వైపు నుండి మందమర్రి వైపుకి బైక్ మీద వెళ్తున్న మందమర్రి పోలీస్ కానిస్టేబుల్ జక్కని శ్రీధర్ ను మందమర్రి నుండి మంచిర్యాల వైపు వెళ్తున్నటువంటి ఎపీ20టిఏ 9549 నంబరు గల లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా, అజాగ్రత్తగా లారీ నడిపి బైక్ పై వెళుతున్న వ్యక్తిని ఢీ కొనగా అక్కడే మృతి చెందడం జరిగిందని, మృతుని తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి మందమర్రి ఎస్సై తుకారాం కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా 15 మంది సాక్షులను విచారించి, నిందితుడిపై కోర్టులో చార్జిషీటు ఫైల్ చేశారు. ఈ కేసుపై సోమవారం మంచిర్యాల కోర్టులో నిందితుడిపై వచ్చిన ఆరోపణలపై సాక్షుల వాదనలు, కేసు పూర్వ పరాలు పరిశీలించిన పిదప నేరం రుజువు కావడంతో వ్యక్తి మృతికి కారణమైన నిందితుడు శేరి సుధాకర్ రెడ్డికి 18 నెలల జైలు శిక్షతో పాటు రూ.8000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయాధికారి తీర్పుని వెల్లడించారు. నిందితుడిపై వచ్చిన ఆరోపణలను న్యాయస్థానంలో రుజువు చేసేందుకు తన వాదనలు వినిపించి నేరన్ని రుజువు చేసి నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే అజయ్ కుమార్ ను అలాగే సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు మధుసూదన్, సురేందర్ లతో పాటు లైజనింగ్ ఆఫీసర్ చుంచు వెంకటేశ్వర్లు లను మంచిర్యాల డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేసేవాళ్లు చూడండి

**ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్**






**బెల్లంపల్లి,మార్చి10(సూర్యరేఖ)** బెల్లంపల్లి డెవలప్ కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి మీ కనులారా మీరే చూసి చెప్పాలని ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ అన్నారు.ఏ ఎమ్మెల్యే చేయలేని పని మన ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి కోసం ప్రతిక్షణం ఆలోచన చేస్తూ బెల్లంపల్లిని ఎలా అభివృద్ధి చేయాలి అని, ఆలోచన చేస్తూ ముందుకు వెళ్తున్నారు, ఎమ్మెల్యే హైదరాబాదుకు వెళుతూ ప్రజల సమస్యలపై పోరాడుతూ బెల్లంపల్లి నిధులు తీసుకురావడానికి మాత్రమే అక్కడ ఉంటున్నారు అది అర్థం చేసుకోకుండా, ఎమ్మెల్యే ఉంటలేరు అని దుష్ప్రచారం చేయడం ఇప్పటికైనా మానాలని ఆయన పేర్కొన్నారు.బుగ్గ రోడ్డు ఏ ఎమ్మెల్యే చేయలేని పని మన గడ్డం వినోద్ ఎమ్మెల్యే చేశారని ప్రజలు అతనికి బ్రహ్మరథం పట్టారని వారు తెలిపారు.ప్రజాధరణ వస్తుందని ఓర్వలేకనే ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు.బెల్లంపల్లికి రూ.200 కోట్లు విడుదల,బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని సాధించిన ఘనత మన ఎమ్మెల్యే గడ్డం వినోద్ అని వారు ఈ సందర్భంగా తెలిపారు.విమర్శలు చేసేవారు అభివృద్ధి వైపు చూడండి అని వారు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే జీవితమే ఆదర్శం

**సావిత్రిబాయి పూలే ఆశయాలు సాదిద్ధాం..**

**విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యం..**

**రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ**

**2025 ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి..**



**రాజేంద్రనగర్,మార్చి10** నేటి యువతకు,ఉపాధ్యాయులకు తొలితరం మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించిన సావిత్రిబాయి పూలే జీవితమే ఆదర్శమని టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి,జై భీమ్ జై రామ్ జయంతుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం,లు అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మాతృమూర్తి సావిత్రి భాయి పూలే 128 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.సామాజిక ఉద్యమకారిణి,రచయిత్రి,సావిత్రిభాయిపూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే నేటి యువతకు ఆదర్శమని,మహిళలపై అణచివేతలు, వివక్షతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని,ఆమె చేసిన సేవలను కొనియాడారు.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు.సావిత్రిబాయి పూలె త్యాగాలను భవిష్యత్ తరాలకు అందచేయాల్సిన బాధ్యత మనందరి ఉందన్నారు.బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే నని వెల్లడించారు.ఆమె ఆశయాలే తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత సిద్ధాంతానికి పునాది అని టిడిపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి తెలిపారు.సావిత్రిబాయి పూలే జీవితం కేవలం స్త్రీల విద్యకు మాత్రమే పరిమితం కాకుండా,సమాజంలోని కుల,మత భేదాలను అధిగమించి అందరికీ సమాన హక్కులు అందించడమే లక్ష్యంగా కొనసాగిందని ఆయన గుర్తు చేశారు.వర్ధంతి కార్యక్రమంలో కోరని బాల్ రాజ్,కోరని శ్యామ్,పచ్చ నర్సింగ్ రావు,పచ్చ శ్రీనివాస్, సత్యనారాయణ,రాజు ముదిరాజ్, కృష్ణమాచారి,పంబాల రాజు,మంగలారం శ్రీనివాస్, గౌడుగు సంజీవ,యాదమ్మ యాదవ్,దుంబాల ఝాన్సీ,ఎడ్లకాడి చంద్ర శేఖర్,బిఆర్ సుమన్,నాగులపల్లి వెంకటేష్,కవ్వగూడెం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణంలో పారిశుద్ధ్య పనులులో నిర్లక్ష్యం..!

-సక్రమంగా చేపట్టాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు

**బెల్లంపల్లి,మార్చి10(సూర్య రేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులను వసూలు చేయడంలో స్థానికులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.ఇంటి బకాయలు, మంచినీటి బిల్లులు వివిధ వార్డులలో తిరుగుతూ ఫోన్లు చేస్తూ మరీ ముక్కు పిండి వసూలు చేసే అధికారులు, సిబ్బంది,వార్డులలో ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని ఎప్పుడైనా అడిగారా అని స్థానికులు మండిపడుతున్నారు. బెల్లంపల్లి పట్టణంలో 34 వార్డులు ఉండగా ప్రతి వార్డులోనూ మున్సిపల్ సిబ్బంది పనులు చేయించడంలో నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తున్నారనేది జగమెరిగిన సత్యం.అంతేకాకుండా మున్సిపల్లో పనిచేస్తున్న సిబ్బంది తక్కువ ఉండడం ద్వారా 34 వార్డులలో సక్రమంగా పని చేయించలేకపోతున్నారు.కానీ ఇంటి బిల్లులు మంచినీటి బిల్లులు మాత్రం వసూలు చేయడంలో మున్సిపల్ అధికారులు,పెద్దన్న పాత్ర పోషించడం జరుగుతుంది.వివిధ వార్డులలో మాజీ కౌన్సిలర్ల కాలపరిమితి ముగియడంతో వారు కూడా పట్టించుకోని విధంగా వ్యవహారించడం ద్వారా వివిధ బస్తీలలో చెత్తాచెదారం పేరుకుపోయింది.మరో ప్రక్క మంచినీరు అందించడం కూడా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణి ద్వారా విఫలమయ్యారు. ఇంతేకాకుండా కన్నాల బస్తీ నుంచి ఇంక్లైన్,సుభాష్ నగర్ వరకు రోజువారీగా పనులు చేయించడం లేదు.కొత్త బస్టాండ్ నుండి మొదలుకుంటే కాంట చౌరస్తా వరకు పార్కింగ్ చేయాలంటే వాహనదారులు భయపడుతున్నారు.ఎందుకంటే పార్కింగ్ స్థలం ఎక్కడ లేనందున షాప్ లో ముందు పార్కింగ్ చేయవలసిన పరిస్థితి బెల్లంపల్లిలో నెలకొంది.దీనిని చూడాల్సిన మున్సిపల్ యంత్రాంగం నిమ్మకునీరెత్తిన చందంగా వ్యవరిస్తున్నారనేది జగమెరిగిన సత్యం.మున్సిపల్ అధికారులు బకాయిలు వసూలు చేసే దానిమీద పెట్టిన శ్రద్ధ పనులు చేయించడంలో కూడా శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు.ప్రతి వార్డును మున్సిపల్ కమిషనర్ సందర్శించాలని డిమాండ్ చేశారు.ఓపిడిఆర్ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.మహేందర్ డిమాండ్ చేశారు.



## పేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ సభ్యుల అండ



**మందమర్రి,మార్చి10(సూర్యరేఖ)** పట్టణంలోని దీపక్ నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన వద్లూరి శంకర్ కు యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు నిత్యవసర సరుకులు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ. శంకర్-విజయలక్ష్మి దంపతులకు కూతురు,కొడుకు సంతానం కాగా కూతురు మరుగుజ్జుతనంతో వికలాంగురాలు కాగా,కుటుంబ పెద్ద శంకర్ కు ఇటీవల బిపి ఎక్కువై చిన్న మెదడుకు సర్జరీ కాగా,కుడి కాలు,కుడిచెయ్యి పక్షవాతం రావడంతో నడవలేని పరిస్థితి ఉందని,శంకర్ తల్లి వృద్ధురాలు కావడంతో మంచానికే పరిమితం కాగా కుటుంబ పోషణ భారం శంకర్ భార్య విజయలక్ష్మిపై పడటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న యూత్ ఫర్ సొసైటీ సంస్థ సభ్యులు బాధిత కుటుంబానికి నెలకు సరిపడా సరుకులను అందించారు.ఎవరైనా దాతృత్వం కలిగిన దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి ఏదో రకంగా సహాయం చేయాలని యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాయబారపు కిరణ్,సురేందర్,ఓజ్జ గణేష్,చోటు,మహేష్,అన్వేష్,చింటూ,కిరణ్,బన్నీ,శరత్ కుమార్,షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ విజేతకు సన్మానం



**మందమర్రి,మార్చి10(సూర్య రేఖ)** తెలంగాణ బాడీ బిల్డింగ్ 70 కిలోల విభాగంలో మొదటి బహుమతి సాధించిన అక్షయ్ ను మందమర్రి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మంచిర్యాల జిల్లా నస్పూర్ లో తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి సుమారు వంద మందికి పైగా పోటీలో పాల్గొనగా మందమర్రి పట్టణానికి చెందిన అక్షయ్ 70 కిలోల విభాగంలో మొదటి బహుమతి సాధించిన సందర్భంగా సోమవారం మందమర్రి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి,రాయబారపు కిరణ్,బియ్యపు రవికిరణ్ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి,సోషల్ మీడియా ఇన్చార్జిలు సురేందర్,అన్వేష్,పసునూటీ రాము,మణిదీప్, చింటూ,ఆంజనేయులు తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు






**మందమర్రి,మార్చి10(సూర్యరేఖ)** నగదు రహిత లావాదేవీల్లో ఆర్థిక సమాచారాన్ని రక్షించుకునేందుకు డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ శాఖ ప్రతినిధులు బిఎల్ రాయుడు,ఎం హరీష్ లు అన్నారు.మండలంలోని చిర్రకుంట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డిజిటల్ చెల్లింపుల యుగంలో మోసాలను ఎలా ఎదుర్కోవాలి,డిజిటల్ చెల్లింపుల వల్ల ప్రయోజనాలు,నగదు రహిత చెల్లింపులు జరిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ డిజిటల్ చెల్లింపులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారని, ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ చెల్లింపులు జరిపే దేశాల్లో భారతదేశం మొదటి స్థానమని,ఇందుకు పొదుపు సంఘాల మహిళలు కూడా ముఖ్య కారణమని తెలిపారు.వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ..నగదు తీసుకెళ్లడంలో అసౌకర్యంతో పాటు అభద్రతను కూడా తగ్గిస్తుందని అన్నారు.విక్రత కస్టమర్ ఇద్దరికీ పారదర్శకతతో పాటు జవాబుదారితనాన్ని నిర్ధారిస్తుందని అన్నారు.నగదు రహిత లావాదేవీల ద్వారా డిజిటల్ యుగంలో నూతన అధ్యాయం మొదలైందని,ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వ్యవసాయ ఉత్పత్తులైన విత్తనాలు,ఎరువులు తదితర అవసరాలకు,మార్కెట్లో అమ్మకం జరిపినప్పుడు డిజిటల్ విధానాల ద్వారానే చెల్లింపులు చేస్తున్నారని తెలిపారు.ఇందిరా క్రాంతి పథం సిసి చారి మాట్లాడుతూ..డిజిటల్ లావాదేవీలు జరిపేటప్పుడు పాస్ వర్డ్ ల విషయంలో గోప్యత పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజీబి మందమర్రి శాఖ ఫీల్డ్ అధికారి రాజేష్,కాంగ్రెస్ నాయకులు గందే రామ్ చందర్,రైతులు,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభ..

**మహాసభను విజయవంతం చేయండి..**

**జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,కార్యదర్శి ప్రవీణ్ కుమార్**



**రాజేంద్రనగర్,మార్చి 10** టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,కార్యదర్శి ప్రవీణ్ కుమార్,లు పిలుపునిచ్చారు.మంగళవారం శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న జిల్లా రెండవ మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ మహాసభకు మీడియా అకాడమీ చైర్మన్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి,మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాజీద్,సత్యనారాయణ, నగునూరి శేఖర్,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ కార్యదర్శి రాంనారాయణ లతో పాటు పలువురు జాతీయ,రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు వెల్లడించారు.జిల్లాలోని జర్నలిస్టులు అందరూ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు.జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.

# మహనీయురాలు సావిత్రిబాయి పూలే..






### ఆమె సేవలు దేశానికే ఆదర్శం..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,

**రాజేంద్రనగర్,మార్చి 10**స్వాతంత్ర్యం రాక పూర్వమే దేశంలోని మహిళలకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన మహా మేధావి అక్షర సరస్వతి సావిత్రిబాయి పూలే అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ముందు జ్యోతిబాపూలే ఉత్సవాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సావిత్రిబాయి సేవలు నేటితరం ప్రజలకు ఉపయోగపడుతూ ఆదర్శంగా నిలిచాయన్నారు. ముఖ్యంగా మహిళలకు ఆరాధ్యురాలై చదువుల తల్లిగా గుర్తుండిపోయిందన్నారు.మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు.పూలే విద్యావ్యాప్తికి, సమాజ శ్రేయస్సుకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమాచారి,సత్యనారాయణ ముదిరాజ్,కరణం యాదయ్య ముదిరాజ్,పంబాల రాజు,పచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త అవయవ దానాలు చాలా ముఖ్యం







**లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320డి గవర్నర్ నగేష్**

**రామాయంపేట,మార్చి10 (సూర్యరేఖ)** రక్తదానము, అవయవదానం అనే రెండు దానములు నేటి పరిస్థితుల్లో సమాజంలో అవసరము ఉన్నవారికి సరియైన సమయంలో దొరకనట్లయితే అపాయకరమని లయన్స్ క్లబ్స్ ఇంటర్ నేషనల్ జిల్లా 320 డి గవర్నర్ నగేష్ పంపాటి అన్నారు. హైదరాబాద్ లోని రాగి కన్వెన్షన్ లో జరిగిన లయన్స్ జిల్లా 320-డి,19 వ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్ లో రామాయంపేట లయన్సక్లబ్ చార్టర్ సభ్యులు లయన్ డా.ఏలేటి రాజశేఖర్ రెడ్డి రూపొందించిన తన 18వ రక్త,అవయవ దాన ప్రచార గోడపత్రిక ను విడుదల చేశారు.గత కొంతకాలంగా రక్త అవయవ దాన ప్రచారానికై తీవ్ర కృషి చేస్తున్నట్లు,దానివల్ల లయన్స్ జిల్లా 320-డిలో విస్తృతంగా రక్తదాన శిబిరంలను నిర్వహించినట్లు తెలిపారు.అలాగే అవయవదానం కూడా చాలా ప్రాముఖ్యతను పొందిందని,ఎంత ప్రచారం నిర్వయించిన కూడ దాతలు ముందుకు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు.లయన్స్ తమ తమ క్లబ్ ల ద్వారా రక్త,అవయవ దానాలకు విస్తృత ప్రచారం నిర్వహించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు,ఏరియా గాట్ లీడర్ ఆర్.సునీల్ కుమార్,ఇతర లయన్స్ నాయకులు లయన్ ఏ. అమర్నాథ్ రావు,గవర్నర్ ఎలెక్ట్ ,లయన్ ఎం. విజయలక్ష్మి,ఫస్ట్ వైస్ గవర్నర్ ఎలెక్ట్,లయన్ డిచిపల్లి నరసింహ రాజు,సెకండ్ వైస్ గవర్నర్ ఎలెక్ట్ ,లయన్ కె.సూర్యనారాయణ,జి.ఎల్.టి ఎక్స్టెన్షన్ లీడర్, ఇతర లయన్స్ నాయకులు,ప్రముఖులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే





**మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్**

**ఉప్పల్,మార్చి10 (సూర్యరేఖ)**విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని రామంతపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ అన్నారు.సావిత్రి భాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ ను,ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుని బుర్ర మహేందర్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు.ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో దివిటి మల్లయ్య కే.పీ.శాంత, సబిత, తులసి, అనురాధ, నరసింహ, లక్ష్మణ్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ చౌరస్తాలో ఘనంగా సావిత్రి భాయి పూలే వర్ధంతి వేడుకలు

**నివాళులర్పించిన బీఆర్ఎస్ నేత**

**పిట్టల నరేష్ ముదిరాజ్**



**ఉప్పల్,మార్చి10 (సూర్యరేఖ)** సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతిని సోమవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.చిల్కానగర్ చౌరస్తాలో సావిత్రి భాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ...సావిత్రి భాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతార జిల్లాలో ఒక రైతు కుటుంబంలో జన్మించిందని,ఆమె భారతీయ సంఘ సంస్కర్తగా ఉపాధ్యాయినిగా రచయిత్రిగా సేవలందించారని తెలిపారు.ఆమె భర్త ఐన జ్యోతిరావు పూలె సహకారంతో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి మహిళా సకల హక్కుల కొసం పోరాటం చేసారని గుర్తు చేశారు.నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాటం చేసారని ఆమె ఆధునిక భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని వెల్లడించారు.మానవ హక్కుల గురించి సామాజిక సమ్యస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి మహిళా సేవా మండల్ అనే మహిళా సంగాన్న స్థాపించి బాల్య వివాహాలకు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారని ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్,పల్లె నర్సింగ్ రావు,గుడి మధుసూధన్ రెడ్డి,ఈరెల్లి రవీందర్ రెడ్డి,కొంపల్లి రవీందర్ ముదిరాజ్,మాస శేఖర్,అకిటి బాల్ రెడ్డి, విబి నర్సింహా, శనిగరం తిరుమలేష్,ఎడ్ల పరమేశ్వర్, మాటేటి కైలాసం, ప్రతాప్ రెడ్డి,గిరెడ్డి జనార్దన్ రెడ్డి, దాసరి సిద్దయ్య,నిమ్మనగోటి యాదగిరి,పోచయ్య, సుందర్,ముస్క అశోక్ ముదిరాజ్, యువజన నాయకులు గంధమల్ల బాలరాజు,కల్వాల సంతోష్, పాలమాకుల సురేష్,యాసరేని నరేష్,ప్రజాపతి పొట్టోలు, రాజు,శ్యామ్,జిత్తు బర్తాకుల బాబు కల్వాల సురేష్ ముదిరాజ్ దాచేపల్లి సాయికుమార్, యెల్లబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభిప్రాయ సేకరణ మళ్లీ నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు**




**బెల్లంపల్లి,మార్చి10 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామలోని శాంతిఖని ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,నిజామాబాద్ రీజనల్ ఆఫీస్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు ఎక్స్ టెన్షన్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు గ్రామాలైన బట్వాన్ పల్లి,పెర్కపల్లి,ఆకెనపల్లి,లింగపూర్,తాళ్ల గురిజాల గ్రామాల ప్రజలను వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలపకుండా వందలాది పోలీసులు సింగరేణి ఎస్, పిసి సిబ్బంది అడ్డుకోవడం జరిగింది.కావున ప్రభావిత గ్రామాల ప్రజల అభిప్రాయాలను తీసుకోవడం కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని ప్రభావిత గ్రామాలైన బట్వాన్ పల్లి, పెర్కపల్లి,ఆకెనపల్లి,లింగపూర్,తాళ్ల గురిజాల గ్రామాలలో గ్రామాల వారీగా మళ్లీ నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ప్రభావిత గ్రామాల రైతులు,ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగతి కిరణ్ కుమార్కందుల రాకేష్ కుమార్,ఆకిరెడ్డి శంకర్,కందుల శంకరయ్య, మాజీ ఎంపీపీ, లు గోమాస శ్రీనివాస్,తొంగల మల్లేష్, సింగతి నరేందర్,గోమాస వినోద్ కుమార్,అచ్చె శివ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వివాహానికి ఆర్థిక సాయం..



**రామాయంపేట,మార్చి 10 (సూర్యరేఖ)** నిరుపేద కుటుంబ వివాహానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ మేరకు రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన నిరుపేద డేవిడ్ కూతురు వివాహానికి కటారెడ్డి తిరుపతిరెడ్డి%ు% ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో నిరుపేద కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కంట తిరుపతిరెడ్డి శుభ,ఆశుభ కార్యక్రమాలకు తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్యామ్ రెడ్డి,రాజ గుప్త బిక్షపతి,సుధాకర్, దేవేందర్, సంతోష్ జి. స్వామి,సాయిలు,సాయిలు,సిద్దయ్య నవీన్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పిస్తా హౌస్ హొటల్ పార్కింగ్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బేకరీ,టీస్టాల్ ను తొలగించండి..

**బిజెపి సీనియర్ నాయకులు పి.రామరాజు యాదవ్**




**ఉప్పల్,మార్చి10(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని పిస్తా హౌస్ ముందు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బేకరీ,టీ స్టాల్ ను తొలగించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు చిలుకానగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పి.రామరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిస్తా హొటల్ పార్కింగ్ ప్రదేశంలో అనుమతుల కు విరుద్ధంగా చాయ్ దుకాణం,బేకరీ, లను నిర్వహిస్తుండడంతో హొటల్ కు వచ్చే జనం వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తుండడంతో ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొన్నారు. ఉదయం,సాయంత్రం రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ఆ రోడ్డున వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ కు వివరించారు.గత జనవరి 26వ తేదీన హొటల్లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక వాహనం లోపలికి వెళ్లలేక అనేక ఇబ్బందులు పడ్డారని,రోడ్డుపైనే అగ్నిమాపక శాఖ వారు వాహనాన్ని నిలిపి ప్రమాదాన్ని నివారించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బేకరీ టీస్టాల్ తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





**ఉప్పల్,మార్చి10 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ వార్డు కార్యాలయం స్నేహపురి కాలనీలో సోమవారం నాచారం డివిజన్లో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులు, డివిజన్లోని బీఆర్ఎస్ పార్టీ మహిళలతో కలిసి కార్పొరేటర్ మహిళా దినోత్సవం వేడుకలు సంబరంగా జరిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గత తొమ్మిది సంవత్సరాలుగా నాచారం డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు మహిళ పారిశుద్ధ్య కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారితో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ మహిళలందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**సంఘ సంస్కర్త సావిత్రీబాయి..**
**ఫౌండర్ అశ్విని శ్రీనివాస్**

**రామాయంపేట,మార్చి10 (సూర్యరేఖ)** భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకల సందర్భంగా రామాయంపేట పట్టణంలోని సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం ఆమె సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. సమాజంలో అసమానతల మీద ఆలు పెరగని పోరాటం చేసి మహిళా హక్కులను సాధించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలే స్త్రీవిద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. మహిళల హక్కుల కోసం సావిత్రిబాయి పూలే పోరాటం చేశారని తెలిపారు. అలాగే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి అనేక ప్రయత్నం చేసిన సామాజిక ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని అన్నారు. అలాగే మహాత్ములు చూపిన బాటలో యువత నడుస్తూ చెడు మార్గాన్ని వదిలిపెట్టి సన్మార్గంలో నడుస్తూ



మంచి లక్షణాలను అలవాటు చేసుకొని మంచి యువకులుగా ఎదగాలని,సమాజానికి మన వంతుగా ఎంతో కొంత సహాయం చేయాలని, మహనీయుల ఆశయాలను పునికిబుచ్చుకొని మన చుట్టూ ఉన్న ప్రాంతమునకు,ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్రమైన గంగా రాములు, సుంకోజు దామోదర్,అల్లాడి వెంకట్, శశికాంత్,రెడ్డమైన నరేష్,దేవుని రవి,పిట్ల శ్రీశైలం, పుట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సభ్యులు చిన్నమైల్ అంజిరెడ్డిని మర్యాపూర్వకంగా కలిసిన బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా, ఐటీ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్





**అందోల్, మార్చి 10 (సూర్యరేఖ)** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,మెదక్,ఆదిలాబాద్ బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ చిన్మమైల్ అంజిరెడ్డి అఖండ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ పార్టీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కమిటీ సభ్యులు మర్యాదపూర్వగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్ మాట్లాడతూ...గ్రాడ్యుయేట్ల తరుపున నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండరు రిలీజ్, గ్రాడ్యుయేట్ కి సంబంధించిన సమస్యల గురించి ఎమ్మెల్సీ సి అంజి రెడ్డితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి,బిజేపీ జహీరాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా, ఐటీ కన్వీనర్ పట్లోళ్ల సతీష్ కుమార్,మెదక్ పార్లమెంట్ సోషల్ మీడియా కో- కన్వీనర్ వెంకట్ గౌడ్,బిజేపీ పార్టీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో- కన్వీనర్ దేవేందర్, చందపురం బిజేపీ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ సోషల్ మీడియా కో- కన్వీనర్ పాండురంగారెడ్డి,బిజేపీ పార్టీ నారాయణఖేడ్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ శరణప్పా,కో కన్వీనర్ మహాదేవ్,బిజేపీ పార్టీ వట్టిపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్,బిజేపీ పార్టీ మానూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ విజయ్,బిజేపీ కార్యకర్తలు మహేష్ గౌడ్, రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గౌని ప్రసాద్ 20వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు..

**శివంపేట,మార్చి10 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో పెద్ద గౌని ప్రసాద్ 20 వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ప్రసాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమేశ్వర దేవాలయాలం గూడూరులో నిర్మిస్తున్న నిత్యారాదన నివేదన వంటగదికి ఒక లక్షా పదమూడు వేలు,దేవాలయ పూజారి శాస్త్రుల రాజశేఖర శర్మ,కీ.శే.శాస్త్రుల అనంతరామ శర్మ కమారులకు రూ.50 వేలు అందచేయడం జరిగినది.కార్యక్రమంలో భాగంగా పాంబండ గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు వామన శర్మ మాట్లాడుతూ... ప్రసాద్ హయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు నాయకుని లక్షణాల గురించి విద్యార్థులకు వివరించారు. అతి చిన్న వయసులోనే సర్పంచిగా బాధ్యతలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందించాడని,ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రసాద్ సర్పంచ్ గా ఉన్న సమయంలో నాయకులు,ప్రజల మేలును అనుక్షణం ఆలోచిస్తూ వారి అభివృద్ధికి దోహదం చేసేవారని,ప్రస్తుత రాజకీయ నాయకులకు,అప్పట్లో ఉన్న నాయకులకు ఉన్న తేడాను ఈ సందర్భంగా విద్యార్థులకు చెప్పారు.



## షబ్బీర్ అలీకి ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం బాధాకరం.

జ్ఞానేశ్వరి రవి ప్రసాద్



**కామారెడ్డి,మార్చి 10 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ అలీకి ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం బాధాకర విషయమని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు. కాంగ్రెస్ అంటే షబ్బీర్ అలీ కాంగ్రెస్ కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్దన్నగా వ్యవహరిస్తున్న షబ్బీర్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నపించుకున్నారు. కామారెడ్డి జిల్లాలో పార్టీలకతీతంగా షబ్బీర్ అలీ నిరుపేదలకు అండగా నిలుస్తూ కరోనా టైంలో కూడా తన సొంత డబ్బులతో ఆక్సిజన్ సిలిండర్లు అందజేసి వందలాది మంది ప్రాణాలు కాపాడాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె కోరారు.

## టాపాస్ కామారెడ్డి మండలం అధ్యక్షుడిగా తగి లేపల్లి భాస్కర్..




**కామారెడ్డి,మార్చి 10(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా టాపాస్ కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాఘవ రెడ్డి కామారెడ్డి మండల అధ్యక్షుడిగా తగిలేపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జంగం శశిధర్, లను నియమించినట్లు రాఘవరెడ్డి తెలిపారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యాయ సమస్యలపై కృషి చేస్తామని శశిధర్ భాస్కర్ తెలిపారు.

## మహనీయుల జయంతి,వర్ధంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించాలి..



**రామయంపేట,మార్చి10 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే జయంతులు,వర్ధంతుల కార్యక్రమాన్ని అధికారికంగా చేస్తున్నప్పటికీ రామాయంపేట మున్సిపల్ నాయకులకు మాత్రం తమకు సంబంధంలేని అంశం అంటూ గాలికి వదిలేస్తున్నారని పోచమ్మ అశ్విని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల పండగల రోజు సైతం కార్యక్రమాన్ని చేస్తున్న తామే అక్కడ పేరుకుపోయిన చెత్తకుప్పని తొలగించి మహనీయులను నీటితో శుభ్రం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని పోచమ్మ అశ్విని ఆరోపించారు. ఇంకా ఈ పరిస్థితి మారాలంటే ఎంత సమయం పడుతుంది,ఎప్పటికీ మున్సిపల్ అధికారులకు కనువిప్పు కలుగుతుందో,ఈ విషయాలను ప్రజలతో పాటు ఉన్నత స్థాయి అధికారులు,నాయకులు గమనించాల్సిందిగా కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తుంటే,స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పట్ల ఆవేదన. వ్యక్తం చేశారు.

# టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నారీశక్తి పురస్కారాలు





**మందమర్రి ,మార్చి 10 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సేవ సంస్థ ఆధ్వర్యంలో నారీశక్తి పురస్కారాలు అందజేశారు.సంస్థ నిర్వహకుడు సునార్కర్ రాంబాబు నేతకాని అధ్యక్షతన టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్,సమిష్టి చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వల్లభాపూరపు సూర్యనారాయణ, పున్నమ్మ జ్ఞాపకార్థంగా సోమవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించి నారీ శక్తి పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెంబర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రం డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్,కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం,పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్,లు పాల్గొని పున్నమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ పిహెచ్సి మందమర్రి వైద్యురాలు సి. మానస,పల్లె దావఖన మెడికల్ అధికారి వైద్యురాలు పి.భవాని,మహిళ కానిస్టేబుల్ పి.సౌజన్య,ఎం. అశ్వితా,బ్యూటీ ట్రైనర్ గడ్డం మానస,కూచిపూడి నృత్య గురువు గట్టు శ్రావణి,వ్యాపార వేత్త బత్తుల సుజాత,పిఈటి శివాని తదితరులు నారీశక్తి పురస్కారాలు అందుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య అతిథులు మాట్లాడుతూ...స్త్రీ లేనిదే జననం లేదని,ఈ సృష్టిలో అన్నిటికీ మూలమైనది స్త్రీ మాత్రమేనని సమాజంలో స్త్రీలను ప్రతి ఒక్కరు గౌరవించాలని,పురుషులతో సమానంగా అవకాశాలు పొందాలని వారు అన్నారు.సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని,,నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకుంటున్నారని, సమాజ కట్టుబాట్ల వల్ల ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలకు డా.బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే వంటి వారు మహిళలలో చైతన్యం నింపారని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మొట్టమొదటి మహిళా డాక్టర్ గా విశేష సేవలందించిన డాక్టర్ ఆనందీబాయి జోషి,అంతరిక్ష ప్రయాణం చేసిన కల్పనా చావ్లా,తొలి మహిళా ఐపీఎస్ అధికారిణిగా కిరణ్ బేడీ తదితరులు కూడా మహిళా లోకానికి ఆదర్శప్రాయులయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తుల సతీష్,రాగిడి రామిరెడ్డి, అసిస్టెంట్ మాస్టర్ సాయి (నటరాజ) తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి







**మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

**పెద్దపల్లి,మార్చి 10( సూర్యరేఖ)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్ లో ఉమెన్ డెవలప్మెంట్,చైల్డ్ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో మహిళల పురోగతి చర్యను వేగవంతం చేయడం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం అశ్ర ఎస్.ఎల్.ఎఫ్ శ్రీనిధి లోన్ ద్వార రూ.3 లక్షతో ఏర్పాటు చేసిన మొబైల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించారు.మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళామణులకు బహుమతులను అందజేశాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రతి రంగంలో మహిళలను గౌరవించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాల్లో కూడా మహిళ లకు సముచిత రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని అన్నారు.మహిళను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్ పని చేస్తుందని గుర్తు చేశారు.అనంతరం 141 సంఘాలకు గాను రూ.19, 58,50,000. చెక్కును మహిళలకు అందజేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించాడు.ఈ కార్య క్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు,డి. ఆర్.డి.వొ కలందిని, మున్సి పల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,సంక్షేమ శాఖ అధికారులు, పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, మున్సిపల్ ఏఈ సతీష్, వినయ్,అకౌంటెంట్ నాగవేణి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా మహిళలు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





**మెదక్,మార్చి 10(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ.ఎస్ మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్,ల ఎస్ఐ, సిఐ,లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని అని తెలియజేశారు.

## ఏ అధికారి ఇళ్లలోనూ కార్మికులు పనిచేయవద్దు..

**కేవీఆర్.**



**కామారెడ్డి,మార్చి 10( సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలోని మున్సిపాలిటీలో కొందరు పారిశుద్ధ కార్మికులు పనిచేయకుండా వేతనాలు తీసుకుంటున్నారని ఈ విషయమై మార్పు రావాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల కార్మికులు యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కార్మికులు నిబద్ధతో పనిచేయాలని, లేకుంటే విధుల నుంచి ఉన్నత అధికారులు తొలగిస్తారని హెచ్చరించారు. అవుట్ సోర్సింగ్ కార్మికులు కొందరు ఇన్ఫార్మర్లుగా మాత్రమే పని చేస్తున్నారని,వారు తీరు మార్చుకోవాలని సూచించారు.ఏ అధికారి ఇళ్లలోనూ కార్మికులు పనిచేయవద్దని చెప్పారు.కార్మికులకు జీతాలు ఈ ఎస్ఐపిఎఫ్ పూర్తి అయిన తర్వాతే బిల్లు చెల్లించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు..



**రామయంపేట,మార్చి10 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో ఎస్సీ కాలనీలో గత బుధవారం రాత్రి ఊట్ల విజయ్ తండ్రి రాజయ్య గుండెపోటుతో మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి సోమవారం రామాయం పేట బీఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.అదే విదంగా ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ మల్యాల కిషన్ తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్యాల కిషన్ టంకరి పెద్ద స్వామి,సిద్ధం భిక్షపతి,ఓడ్డి స్వామి,బైరం నర్సింలు,పాతూరి సిద్ధ రాములు,ఎర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవే ఫలితాలు.
## నీలం చిన్న రాజులు.



**కామారెడ్డి,మార్చి 10( సూర్యరేఖ)** రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు కైవసం చేసుకున్నామని ఇదే ఊపుతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తారని కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నీలం చిన్నరాజులు అన్నారు కామారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలంగా ఉందని,ప్రతి కార్యకర్త దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.అబద్దాలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని,ఆడపిల్లలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేరని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేక ముఖ్యమంత్రి లేవత్ రెడ్డి చేతులు ఎత్తేసారని ఆయన ఆరోపించారు.హామీల నుంచి ప్రజల దృష్టిని మరిచేందుకే బిజెపిపై విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

## రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామచంద్రరావు..



**గండిపేట్,మార్చి10** కిస్మత్పూర్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షునిగా జి. రామ్ చందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం కిస్మత్పూర్ శ్రీకృష్ణకాలనీలోని ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఏ.రామచంద్ర రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా విట్టలయ్య, కోశాధికారిగా మధు సూదనారావు, గౌరవ అధ్యక్షులుగా ఏ.సత్తయ్యగౌడ్, ఎం.దశరథ్ ముదిరాజు,లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రామ్ చందర్ రావు మాట్లాడుతూ... రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు. రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శ్యాంబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి






## రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,మార్చి10(సూర్యరేఖ)** శ్యాంబాబా ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ రాంబాగ్ అత్తాపూర్ శ్యామ్ మిత్ర మండల ఆధ్వర్యంలో నిర్వహించిన రాంబాగ్ రామ మందిర్ ప్రాంగణం నుంచి కాచిగూడ రామ్ మందిర్ వరకు జరిగే శ్యాం బాబా శోభాయాత్రలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కమిటీ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమం చేశారు.అనంతరం శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...కనులు పండుగ శోభయాత్ర జరుగుతుందని,ఈ కార్యక్రమంలో తమను కూడా భాగస్వామ్యం చేసినందుకు,ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. శ్యాంబాబా ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలు,జగదీష్,పవన్ కుమార్, రాజేంద్ర అగర్వాల్,శ్రీకాంత్,అశోక్,శర్మ,సునీల్ కుమార్, వెంకట్ రెడ్డి, వాసు,స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్తాపూర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో బోర్ వేయించిన బొక్క బాల్ రెడ్డి






**రాజేంద్రనగర్,మార్చి10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు,గ్రామ పెద్దలు సహకారంతో మంచినీళ్ళ బోరు వేయించి మోటర్ ఏర్పాటు చేశారు.తాను బొక్క బాల్ రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి వరకు చదువుకునేందుకు స్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వ స్కూల్ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఇంకా మనం చదువుకున్న స్కూల్లో అనేకమంది పేదవాళ్లు చదువుకుంటున్నారు.వాళ్లకు అనేక వసతులు సమకూర్చాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇక్కడ ఈ స్కూల్లో చదివిన వాళుఎంతోమంది మంచి జాబుల్లో మంచిగా ఉన్నంత స్థాయిలో ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ తోచినంత సహాయం చేసి ప్రభుత్వ పాఠశాలనే కాదు మీ మీ ఊర్లలో ఎక్కడ గాని ప్రభుత్వ స్కూల్లో క్లాస్ రూంలు,మరుగుదొడ్లు ఫర్నిచర్ గాని ఏవైనా మీరందరూ కలిసి తోచిన సహాయం చేస్తానని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,జీవిత రెడ్డి, కొమురయ్య,ఎంఈవో రాజేంద్రనగర్ మండల శంకర్ రాథోడ్,ప్రిన్సిపల్ శ్రీలత,పిఆర్టీయూ రాజేంద్రనగర్ మండల, తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సాగర్, ఉపాధ్యాయు రాలు సాయి ప్రసాద్ రావు,రజియా బేగం, జ్యోతి,రోజారాణి, టిడి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ప్రత్యేక యాప్

**జలమండలి ఎండీ అశోక్ రెడ్డి**





**రాజేంద్రనగర్,మార్చి10 (సూర్యరేఖ)** జలమండలి ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ప్రత్యేక యాప్ ను రూపొందించారు.బోర్డు పరిధిలో హెల్త్ కార్డు ఉన్నవాళ్లకు ఆరోగ్య సేవల్ని మరింత సులభతరం చేసేందుకు మెడ్ ఫ్లాష్ అనే మొబైల్ అప్లికేషన్ తయారు చేశారు.ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి ఈ అప్లికేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జలమండలి ఉద్యోగుల కోసం ఇలాంటి యాప్ తయారు చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈయాప్ ను అర్హులైన వారు వినియోగించాలని తెలిపారు.డివిజన్లలో ఆరోగ్య సేవలకు సంబంధించిన పనిచేసే వాళ్లకు,ఈ యాప్ వినియోగం గురించి ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.హెల్త్ కార్డు ఉన్న ఉద్యోగులకు సత్వర ఆరోగ్య సేవలు అందించేందుకు ఈ యాప్ తీసుకొచ్చారన్నారు.ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తినప్పుడు ఈ యాప్ ఉపయోగించి సేవల్ని పొందవచ్చన్నారు.యాప్ ద్వారా ఆ వివరాలు నమోదు చేసుకుంటే ఏజెన్సీ వాళ్లు వెంటనే స్పందించి,ఆరోగ్య వివరాలు,మంచి వైద్యం అందించే ఆసుపత్రులను కూడా సూచిస్తారన్నారు. అవసరమైతే అంబులెన్స్ ను కూడా ఇంటి దగ్గరకు పంపించే సౌకర్యాన్నీ కల్పించారన్నారు.హెల్త్ కార్డులు ఉన్న ఉద్యోగులకు ఇలాంటి క్యాష్ లెస్ సర్వీస్ అందించడం దేశంలోనే మొదటి సారి కావడం విశేషమన్నారు.జలమండలిలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్స్ దాదాపు 6685 మందికి హెల్త్ కార్డులు ఉన్నారన్నారు.వీరితో పాటు వీరి మీద ఆధారపడిన వారందరు..దీని ద్వారా సంవత్సరానికి రూ.3 లక్షల వరకు ఉచిత సేవలను పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ,డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్.ప్రవీణ్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ.శ్రీధర్,పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,ప్రావిడెన్స్ ఇండియా ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి బాల తదితరులు పాల్గొన్నారు.

## భూతగాదాల పరిష్కారానికి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి..

**మండల తహసిల్దార్ సతీష్ కుమార్**




**మందమర్రి,మార్చి10(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని గ్రామాలలో నెలకొన్న భూ తగాదాల సత్వర పరిష్కారానికి మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ...మండలంలోని వివిధ గ్రామాల్లో భూ వివాదా సమస్యలు పరిష్కరించేందుకు మండలంలోనీ తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి తహసీల్దార్, ఎస్ హెచ్ ఓలు దరఖాస్తులు స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక నుండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ ల ఆధ్వర్యంలో భూ తగాదాల పరిష్కారాలకు ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి అవకాశాన్ని భూ బాధిత రైతులు సద్వినియోగపరుచుకోవాలని తహసిల్దార్ సూచించారు.బాధితుల అర్జీలను స్వీకరించి,అట్టి ఫిర్యాదులను తప్పని సరిగా విచారణ చేసి,పరిశీలించి చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి,అర్జిదారులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో అభివృద్ధి పనులను మంజూరు చేయాలి..

**జోనల్ కమిషనర్‌ను కోరిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,మార్చి10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని రాజేంద్రనగర్ నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి జోనల్ కమిషనర్ వెంకన్నను కోరారు.ఈ మేరకు వెంకన్నను తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రపోజల్ లెటర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గం పరిధిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన పనులను మంజూరు చేయాలన్నారు.ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి రోడ్డు వ్యవస్థ నూతన చర్చించారు.ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించి మంజూరు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తోకల శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

**-ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, మార్చి10(సూర్యరేఖ)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం దక్షిణకాశీగా పేరుగాంచి న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానంతరం వేద పండితుల ఆశీస్సులతో తీర్థ ప్రసాదాలను స్వీకరించి,వేద మంత్రోచ్ఛరణల మధ్య పవిత్రమైన అనుభూతిని పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు.శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుగ్రహం తో, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.

# ఘనంగా మడేలేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవం




**నిజాంపేట,మార్చి10(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రజకుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేశ్వర శీతల దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మడేలేశ్వర శీతలదేవి,ల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీ మడేలేశ్వర శీతల దేవి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు.ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని ఆ స్వామివారి కృప గ్రామస్తులపై ఉండాలన్నారు.స్వామివారి కల్యాణం అనంతరం రజక కుల సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో రజక కుల బాంధవులు బాలఎల్లయ్య,రాజయ్య,బాలమల్లయ్య, ముత్తయ్య,భూమయ్య,డబ్బాలురోటి నర్సింలు, బాలయ్య, నర్సింలు,వెంకటయ్య,భైరయ్య,చంద్రం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తు ఆకాశం..అభివృద్ధి పాతాళం..!




**తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన స్థానిక నాయకులు..**
**నియోజకవర్గ స్థాయి నుంచి గ్రామస్థాయి కాక మున్సిపల్ స్థాయిలో..**
**కొత్త మండలాలు సైతం వేగంగా అభివృద్ధి జరిగాయి..**
**కానీ రామాయంపేట అందుకు నోచుకోలేదా.!**
**అభివృద్ధి అనేది వారికి కచ్చితంగా తెలుసు..**
**పార్టీలకతీతంగా వీధి అభివృద్ధికి నాయకులు సహకరిస్తే అన్ని సాధ్యం...**

**రామాయంపేట,మార్చి10(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణం చుట్టుముట్టు ప్రాంతాల కంటే ఏడు తాటి చెట్టు ఉండి ఎలాంటి నీటిపారులకు నదుల అనుసంధానికి అవకాశం లేకపోవడం ఒక ఎత్తు అయితే ఇక్కడ స్వతంత్రం వచ్చిన నుండి నియోజకవర్గంగా నిలిచి ఢిల్లీ రాజకీయాలకు అండగా నిలిచింది.ముఖ్యమంత్రులు,మహామహులు ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎక్కడ అభివృద్ధి లేకపోవడం దురదృష్టకరమని ప్రజలంటున్నారు.ఎంతో ఎత్తులో ఉన్న రాజకీయంగా పలుకుబడి ఉన్న అభివృద్ధి మాత్రం పాతాళంలో ఉన్నది.ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో రామాయంపేట నియోజకవర్గం,తాలుక,మండల కేంద్రం ఉండి ఎంతో కళకళలాడుతూ ఉండేది.కాలక్రమంలో నియోజకవర్గం పోవడం జరిగింది.అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామాయంపేట నుంచి నిజాంపేట మండలం విడిపోయింది.అంతేకాకుండా కొన్ని కార్యాలయాలు తరలిపోవడం జరిగాయి.రామాయంపేట ప్రధానంగా పట్టణ అభివృద్ధి రోజురోజుకు దీనస్థితిలోకి జారిపోతుంది. నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, మేడ్చల్ ,హైదరాబాద్, సంగారెడ్డిలకు వెళ్లడానికి ఇది కేంద్ర బిందువు.నిత్యం ఎన్నో వాహనాలు ప్రయాణికులు రాకపోకలు జరిగే పట్టణం. అయినప్పటికీ ఇప్పటివరకు ప్రధానంగా రోడ్లు,నిర్మాణం లేకపోవడం వ్యాపార వాణిజ్య సంస్థలు సైతం అభివృద్ధి లేకపోవడం వల్ల ఇటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు కనిపించడం లేదు.మండల స్థాయి నుంచి జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు ప్రధాన పార్టీల్లో ఎంతో అనుభవం కలిగిన నాయకులు ఉండి ఆయా పార్టీలకు చెందిన పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పట్టణ అభివృద్ధి జరగకపోవడం విడ్డూరంగా ఉంది.పదేపదే ఒకరి పార్టీని ఒకరు నాయకులను మరొకరు దూషించుకోవడం తప్ప అభివృద్ధి విషయంలో కలిసికట్టుగా ఉంటే ఇప్పటివరకు రామాయంపేట ఎంతో అభివృద్ధి జరిగేదని ప్రజలు అంటున్నారు.కొత్తగా ఏర్పడిన మండలాల సైతం ఎంతో అభివృద్ధి చెందాయని అక్కడ అన్ని రకాల వ్యాపారాలు,అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రామాయంపేటకు సమీపంలో ఉన్న మండలాలు ఎంతో సుందరంగా వేగంగా అభివృద్ధి జరిగినా రామాయంపేట మాత్రం అదే స్థితిలో ఉంది.పట్టణంతో పాటు మండలంలో ఎంతో అనుభవం ఉన్న నాయకులు అన్ని రాజకీయ పార్టీలో ఉన్నారు.ఎవరి స్వార్థం వారిది,సొంత లాభం కోసం కొంతమంది.రోడ్ సైడ్ నాయకులంతా కోటీశ్వరులుగా మారి అధికార పార్టీ ఏది వచ్చిన ఉన్న పార్టీని వదిలేసి తమ సొంత పనుల కోసం,సొంత అభివృద్ధికి వినియోగించుకుంటున్నారు. కొందరు కార్యకర్తలు వారినీ అనుసరించే పార్టీలు మారడంతో ప్రజల అవసరాలు కనీస కష్టాలు పట్టించుకునే నాధుడు కరువయ్యాడు.పట్టణ మధ్యలో ప్రతి గల్లీ గల్లీ రోడ్డు పక్కల గుంతలతో వర్షాకాలం వస్తే ఇంట్లోకి నీరు రావడం,మున్సిపాలిటీ ప్లానింగ్ కానీ టౌన్ ప్లానింగ్ కానీ ఏ మాత్రం కూడా రామాయంపేటకు మార్పు లేకపోవడం అయినప్పటికీ రామాయంపేట వెనుకబడి ఉండడానికి కారణమేంటని అందరికీ తెలిసిందే.వ్యక్తిగత,పార్టీ భేదాలు విడిచిపెట్టి రామాయంపేటకు ఉపయోగపడే అభివృద్ధి గురించి సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రశ్నిస్తే కచ్చితంగా ఇప్పటికైనా రామాయంపేట ను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది.అధినాయకులు స్థానికంగా లేకపోవడం వారు తమ తమ ప్రాంతాలకు సంబంధించిన అభివృద్ధిలు,ప్రణాళికలు చేస్తున్న రామాయంపేటకు ఏమాత్రం లాభం లేకుండా నష్టం జరుగుతున్న,వెంట ఉన్న నాయకులు కార్యకర్తలుగాని అధినాయకులను అడ్డగించకపోవడం పట్టణ ప్రాంతం,గ్రామం పట్ల ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి కనిపించకపోవడం వల్ల కూడా రామాయంపేట పూర్తిగా రాజకీయ ప్రలోభాల నాయకుల వంచన,పార్టీలు మారుతూ తమ స్వార్థం చూసుకోవడం వల్ల పూర్తిగా వెనుకబడిపోయిందని చెప్పవచ్చు.నియోజకవర్గం మార్పుతో పాటు నియోజకవర్గ మారుతుందన్న అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే ఏమాత్రం కదలకపోయినా ఆమె వెంటనే అనడం వల్లనే నియోజకవర్గం మారిపోవడం ఇక్కడున్న కార్యాలయాలు,అధికారులు వెళ్లిపోవడం జరిగాయని ప్రజలు అంటున్నారు.ప్రస్తుతం ఎలుకకుర్తి రోడ్డు బైపాస్ వల్ల ఇప్పటికే నియోజకవర్గం నుంచి మండలానికి మండలం నుంచి మున్సిపాలిటీకి కుంచకపోయినా రామాయంపేట మరొక చిన్న పల్లెగా గ్రామంగా మారిపోనుంది.బైపాస్ రోడ్ల వల్ల ఇక్కడ జనాలు రాకపోవడం రాకపోక లేకపోవడం సముద్ర గర్భంలో దీపంగా మారిపోతున్న రామాయంపేటకు వెలుగునిచ్చేది ఎప్పుడని ప్రజలు అడుగుతున్నారు. రాజకీయంగా ప్రజా సంఘాలు యువజన సంఘాలు,వాణిజ్య కేంద్రంగా సంఘాలు అభివృద్ధి వేదికగా మారి దీనిపై ఏదన్న ఒక కమిటీ వేసి అభివృద్ధికి ఆలోచిస్తే తప్ప రామాయంపేట అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిపోయింది.మన భవిష్యత్ తరాలకు ఇప్పటి రామాయంపేట ఇస్తే వారి మనసులో మనం చేసిన పొరపాట్లను ఇచ్చినట్లే అవుతుంది.భవిష్యత్ తరాలకు అన్ని రంగాల్లో ఉపయోగపడే విధంగా అందరం కలిసి పనిచేద్దాం అప్పుడే అభివృద్ధి జరుగుతుందని,భావన రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ప్రజలు,పార్టీల నాయకులు,అన్ని వర్గాలు,కుల సంఘాల్లో ఏకతాటిపై ఉండి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బెల్లంపల్లి పట్టణంలో పారిశుద్ధ్య పనులులో నిర్లక్ష్యం..!

### -సక్రమంగా చేపట్టాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు



**బెల్లంపల్లి,మార్చి10(సూర్య రేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులను వసూలు చేయడంలో స్థానికులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇంటి బకాయలు,మంచినీటి బిల్లులు వివిధ వార్డులలో తిరుగుతూ ఫోన్లు చేస్తూ మరీ ముక్కు పిండి వసూలు చేసే అధికారులు,సిబ్బంది,వార్డులలో ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని ఎప్పుడైనా అడిగారా అని స్థానికులు మండిపడుతున్నారు. బెల్లంపల్లి పట్టణంలో 34 వార్డులు ఉండగా ప్రతి వార్డులోనూ మున్సిపల్ సిబ్బంది పనులు చేయించడంలో నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తున్నారనేది జగమెరిగిన సత్యం.అంతేకాకుండా మున్సిపల్లో పనిచేస్తున్న సిబ్బంది తక్కువ ఉండడం ద్వారా 34 వార్డులలో సక్రమంగా పని చేయించలేకపోతున్నారు.కానీ ఇంటి బిల్లులు మంచినీటి బిల్లులు మాత్రం వసూలు చేయడంలో మున్సిపల్ అధికారులు,పెద్దన్న పాత్ర పోషించడం జరుగుతుంది.వివిధ వార్డులలో మాజీ కౌన్సిలర్ల కాలపరిమితి ముగియడంతో వారు కూడా పట్టించుకోని విధంగా వ్యవహరించడం ద్వారా వివిధ బస్తీలలో చెత్తాచెదారం పేరుకుపోయింది.మరో ప్రక్క మంచినీరు అందించడం కూడా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణి ద్వారా విఫలమయ్యారు.ఇంతేకాకుండా కన్నాల బస్తీ నుంచి ఇంక్లైన్,సుభాష్ నగర్ వరకు రోజువారీగా పనులు చేయించడం లేదు.కొత్త బస్టాండ్ నుండి మొదలుకుంటే కాంట చౌరస్తా వరకు పార్కింగ్ చేయాలంటే వాహనదారులు భయపడుతున్నారు.ఎందుకంటే పార్కింగ్ స్థలం ఎక్కడ లేనందున షాప్ లో ముందు పార్కింగ్ చేయవలసిన పరిస్థితి బెల్లంపల్లిలో నెలకొంది.దీనిని చూడాల్సిన మున్సిపల్ యంత్రాంగం నిమ్మకునీరెత్తిన చందంగా వ్యవరిస్తున్నారనేది జగమెరిగిన సత్యం.మున్సిపల్ అధికారులు బకాయిలు వసూలు చేసే దానిమీద పెట్టిన శ్రద్ధ పనులు చేయించడంలో కూడా శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు.ప్రతి వార్డును మున్సిపల్ కమిషనర్ సందర్శించాలని డిమాండ్ చేశారు.ఓపిడిఆర్ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.మహేందర్ డిమాండ్ చేశారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,మార్చి10** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు,అధికారులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.స్వామివారి దర్శనంతరం వేద పండితుల ఆశీస్సులతో తీర్థ ప్రసాదాలను స్వీకరించి,వేద మంత్రోచ్చారణల మధ్య పవిత్రమైన అనుభూతిని పొందామన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**నిజాంపేట,మార్చి10(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి.ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య.కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చదువు నేర్పిన గొప్ప వీరనారి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిపి జిల్లా అధ్యక్షులు సంజీవ్,మండల అధ్యక్షులు చంద్రం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శ్రీనివాస్,అమర్,బ్యాగరి రాజు,శ్రీకాంత్ గౌడ్,లింగంగౌడ్,వై.వెంకటేశం,మోహన్ రెడ్డి,రమేష్,లక్ష్మణ్,మోహన్ రెడ్డి, వినోద్ నాయక్ పంజా శ్రీనివాస్,మంగలి రాజు,కొమ్మాట స్వామి, తదితరులు పాల్గొన్నారు


## శ్రీ విరాట్ విశ్వకర్మ మహిళ పెడేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**రామాంతాపూర్,మార్చి10(సూర్యరేఖ):** ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ మహిళా ఫెడరేషన్ రామంతాపూర్ వింగ్ హబ్సీగూడ డివిజన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను రామంతపూర్ కామాక్షిపురంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండి ఎన్నో కార్యక్రమాలు జరుపుకోవాలని ప్రతి ఒక్క మహిళను ఉద్దేశిస్తూ వేడుకలను జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్పొరేటర్ శ్రీవాణి,మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ,తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళ అధ్యక్షురాలు విజయశ్రీ,వుమెన్ ఎంపవర్ మెంట్ అర్పిత, ముఖ్య అతిధులు రాధమ్మ,డాక్టర్ ప్రియ,ఐవఫ్ నేషనల్ మెంబర్ ఏ స్రవంతి జయం కుమార్,బిళ్ళ కంటే సృజన,ఐవఫ్ అధ్యక్షురాలు నామోజు నాగలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఆర్.అవంతి తదితరులు హాజరయ్యారు.


## కుంభమేళ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -చికిత్స పొందుతున్న విజయ్ కు పుట్ట మధు పరామర్శ



**పెద్దపల్లి,ఫిబ్రవరి10(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గానికి చెందిన వారు ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఫిబ్రవరి 28 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ రెనే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ ను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.కుంభమేళా బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఒక్క లీక్.. డిస్కషన్ అంతా దీని గురించే



రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో ఓ సినిమా తీస్తున్నారు. దీని షూటింగ్ ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ కొండల్లో జరుగుతోంది. అయితే చిత్రీకరణ జరుగుతున్న టైంలో రహస్యంగా తీసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. దీన్ని చూసిన చాలామంది ఏకంగా కథ ఇదే అని కొన్ని చెప్పేస్తున్నారు. లీకైన వీడియోలో మహేశ్ బాబు నడుచుకుంటూ వస్తుండగా.. డిఫరెంట్ గా ఉండే వీల్ ఛైర్ లో పృథ్వీరాజ్ కూర్చుని ఉంటాడు. కాసేపటికి మహేశ్ ని మోకాళ్లపై కూర్చోబెడతారు. వీడియో ఇంతవరకే ఉంది. కానీ పలువురు నెటిజన్స్ మాత్రం కథ ఏమై ఉంటుందా అని చెప్పి అల్లేస్తున్నారు. పృథ్వీరాజ్ ఏదో నిధి కోసం వెతుకుతుంటాడు. ఈ క్రమంలోనే నడవలేని స్థితికి వెళ్తాడని.. దీంతో మహేశ్ బాబుని ఆ నిధి వెతికేందుకు ఒప్పిస్తాడని.. ఇలా నోటికొచ్చినదంతా మాట్లాడుతూ సోషల్ మీడియాలో డిస్కషన్లు పెట్టేస్తున్నారు. ఇది నిజమా కాదా అనే సంగతి పక్కనబెడితే సినిమా మాత్రం జంగిల్ అడ్వెంచర్ అని మాత్రం తెలుసు. రూ.1000 కోట్ల వరకు బడ్జెట్ తో ఈ సినిమాను తీస్తున్నారని.. ప్రస్తుతం ఒడిశాలో షూటింగ్ జరుగుతోందని.. త్వరలో వైజాగ్, శ్రీలంక, కెన్యా తదితర ప్రాంతాల్లో చిత్రీకరణ జరగనుందని సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో?



# చేతులు మారిన నాని సినిమా?

టాలీవుడ్లో గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూనే క్వాలిటీ, వెరైటీ చూపించే హీరో నాని. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం.. ఇలా ఏడాదిన్నర వ్యవధిలో మూడు భిన్న చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించాడు. ఇక ఈ వేసవికి నాని నుంచి రాబోతున్న 'హిట్-3' మీద కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఒక సినిమా చేస్తుండగానే.. ఇంకో సినిమాకు అన్నీ సిద్ధం చేసుకుని.. కొత్త చిత్రం విడుదలైన వెంటనే ఆ చిత్రాన్ని పట్టాలెక్కించడం నానికి అలవాటు. ఈసారి కూడా అలాగే ప్లాన్ చేసుకున్నాడు కానీ.. తాను ఓకే చేసిన చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సిన వ్యక్తి సందిగ్ధంలో ఉండడం వల్ల అది వెంటనే పట్టాలెక్కే పరిస్థితి లేదు. 'హిట్-3' తర్వాత సుజీత్ దర్శకత్వంలో సినిమాను ఓకే చేశాడు నాని. కానీ అతను 'ఓజీ' సినిమాను పూర్తిచేయాల్సి ఉంది. అది పవన్ కళ్యాణ్ చేతుల్లోనే ఉంది. కానీ పవన్ ఇంకా 'హరిహర వీరమల్లు'నే పూర్తిచేయలేదు. అది అయ్యాకే 'ఓజీ' పని మొదలుపెడతాడు. కాబట్టి సుజీత్ ఖాళీ అవ్వడానికి టైం పడుతుంది. ఈలోపు నాని ప్యారడైజ్ పూర్తి చేయనున్నాడు. ఇదిలా ఉండగా.. నాని-సుజీత్ సినిమాను నిర్మించాల్సిన డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ ఆ మూవీ నుంచి తప్పుకుందన్నది తాజా సమాచారం. కారణాలేంటన్నది తెలియదు మరి. అలా అని సుజీత్-నాని మూవీ ఆగిపోతుందని అనుకోవడానికేమీ లేదు. నానితో 'శ్యామ్ సింగరాయ్' చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన వెంకట్ బొల్లినేని లైన్లోకి వచ్చారట. ఈ సినిమాను తన బేనర్లో చేస్తానని.. అందుకోసం ఎన్నిరోజులైనా వెయిట్ చేస్తానని ఆయన అంటున్నారట.

# సమంతలాగే నాకూ ఆ వ్యాధి సోకింది.. చాలామందికి తెలీదు

లకొన్నేళ్లుగా ఆరోగ్యం అస్సలు బాగుండట్లేదంటోంది బిగ్‌బాస్ బ్యూటీ, నటి సనా మక్బుల్ సమంతలాగే తనకు ఆటోఇమ్యూన్ వ్యాధి వచ్చిందని వాపోయింది. శరీరంలోని కణాలు.. అవయవాలపై దాడి చేస్తున్నాయంది. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో సనా మక్బుల్ మాట్లాడుతూ.. కొన్ని అనారోగ్య కారణాల వల్ల నేను ఈ మధ్యే శాఖాహారిగా మారిపోయాను. నేను ఆటోఇమ్యూన్ హెపటైటిస్ రోగినని చాలామందికి తెలియదు.


**2020లో బయటపడింది**

నాకు కాలేయ వ్యాధి ఉంది. ఇది 2020లో బయటపడింది. ఎటువంటి లక్షణాలు లేకపోవడంతో ఈ వ్యాధి ఉందన్న విషయం ఆలస్యంగా తెలిసింది. ఈ వ్యాధి కారణంగా నా శరీరంలోని కణాలు నా అవయవాలపై దాడి చేస్తున్నాయి. అది శరీరమంతటా పాకొచ్చు, కిడ్నీలపైనా దాడి చేయొచ్చు, మోకాళ్ల నొప్పులకు కారణం కావచ్చు, ఇలా ఏదైనా జరగొచ్చు. సమంతకు ఉన్న ఆటోఇమ్యూన్ వ్యాధి మయోసైటిస్. దీని వల్ల ఆమె కండరాల బలహీనతను ఎదుర్కొంటోంది. అలాగే నాకున్న ఆటోఇమ్యూన్ వ్యాధి వల్ల కాలేయం డ్యామేజ్ అవుతోంది.

**నయమవుతుందో.. లేదో!**

స్టెరాయిడ్స్, కొన్నిరకాల ఔషధాలు తీసుకున్నాను. జీవనశైలిలో వస్తున్న మార్పుల వల్ల ఇది వచ్చిందనుకుంటున్నాను. నా ఆరోగ్యం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియట్లేదు. ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందో, లేదో కూడా తెలియదు అని చెప్పుకొచ్చింది. సనా మక్బుల్.. దిక్కులు చూడకు రామయ్య, మామ ఓ చందమామ వంటి తెలుగు సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. హిందీ బిగ్‌బాస్ ఓటీటీ మూడో సీజన్ విజేతగానూ నిలిచింది. ప్రస్తుతం మ్యూజిక్ ఆల్బమ్స్‌లో నటిస్తోంది.






# చిరంజీవి మూవీ ప్లేస్‌లో పవన్ సినిమా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహరవీరమల్లు' సినిమా విడుదలతేదీ మరోసారి వాయిదా పడబోతోంది. ఈ విషయాన్ని ఇంకా నిర్మాత ఎం. దయాకర్ రావు అధికారికంగా ప్రకటించలేదు కానీ ఫిల్మ్ నగర్ లో ఈ వార్త విశేషంగా చక్కర్లు కొడుతోంది. బ్రిటీషర్స్, మొగలాయి చక్రవర్తుల కాలానికి సంబంధించిన చారిత్రక కథతో ఎ.ఎం. రత్నం సమర్పణలో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ తొలి భాగం దాదాపు పూర్తయ్యింది. అయితే పవన్ కళ్యాణ్ పై ఓ కీలక ఘట్టాన్ని రాజస్థాన్ లో చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. దానికి పవన్ కళ్యాణ్ డేట్స్ ఇవ్వలేకపోవడంతో అనివార్యంగా ఈ సినిమా విడుదలను వాయిదా వేయబోతున్నారని సమాచారం. ఆ ఎపిసోడ్ లేకుండానే సినిమాను విడుదల చేయాలని కూడా మేకర్స్ భావించారట. అయితే... అత్యంత కీలకమైన ఆ ఘట్టం లేకుండా విడుదల చేస్తే... అభిమానులు నిరాశ పడే ఆస్కారం ఉందని భావించి, దానికంటే విడుదలను వాయిదా వేయడమే బెటర్ అని అనుకున్నారట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా దాదాపుగా పూర్తి చేసిన బృందం ఈ చిత్రాన్ని ఇప్పుడు ముందు అనుకున్న మార్చి 28న కాకుండా మే 9న విడుదల చేస్తుందట. నిజానికి కొంతకాలంగా 'హరిహర వీరమల్లు' సినిమా మార్చి 28న రాకపోవచ్చుననే ప్రచారం జరుగుతోంది. అందుకే ఆ తేదీలలో నితిన్ 'రాబిన్ హుడ్' సంగీత్ శోభన్ 'మ్యాడ్ స్క్వేర్' (%మీఘుస రానబ్ఘుతీవ%) మూవీస్ ను ఆ చిత్రాల నిర్మాతలు విడుదల చేయడానికి సిద్ధపడ్డారని తెలిసింది. కానీ మొన్నటి వరకూ 'హరిహర వీరమల్లు' చిత్ర సమర్పకులు ఎ.ఎం. రత్నం మార్చి 28న తమ చిత్రం వస్తుందనే పోస్టర్స్ ద్వారా తెలిపారు. మార్చి చివరి వారంతో ఈ రెండు తెలుగు సినిమాలతో పాటు మోహన్ లాల్, పృథ్వీరాజ్ మలయాళ చిత్రం 'ఎంపరాన్', విక్రమ్ తమిళ చిత్రం 'వీరధీర శూరన్2' కూడా తెలుగులో డబ్ అయ్యి విడుదల కాబోతున్నాయి. ఇప్పుడు 'హరిహర వీరమల్లు' విడుదల వాయిదా పడిందని తెలియడంతో వీరందరూ హ్యాపీ.

అయితే... 'హరిహర వీరమల్లు' సినిమా మే 9న విడుదల కాబోతోందనే వార్తలలో నిజం ఉంటే మాత్రం... ఇప్పటికే ఆ డేట్ ను బ్లాక్ చేసుకున్న ఇద్దరు నిర్మాతలు కాస్తంత ఇబ్బంది పడాల్సిందే. సంక్రాంతి బరిలోకి 'విశ్వంభర' తో దిగాల్సిన మెగాస్టార్ చిరంజీవి తన కొడుకు రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'కు దారి ఇచ్చి... తన చిత్రాన్ని వాయిదా వేసుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు అనుకున్న సమయంలో పూర్తి కాకపోవడంతో 'విశ్వంభర' మేకర్స్ తమ చిత్రాన్ని మే9 కి వాయిదా వేశారు. ఎందుకంటే మే 9 చిరంజీవి కలిసొచ్చిన రోజు. ఆయన నటించిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలు అదే తేదీన విడుదల అయ్యి, ఘన విజయాలను సొంతం చేసుకున్నాయి. అయితే... ఇప్పుడు తమ్ముడు పవన్ కళ్యాణ్ కోసం చిరంజీవి 'విశ్వంభర' మరోసారి వెనక్కి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలానే ప్రస్తుతం రవితేజ తన 75వ చిత్రం 'మాస్ జాతర' చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,